01ATP08F_01ATP08F.qxd 08-02-2024 PM 10:55 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 09 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

మళ్లీ టిడిపిలోకి..వైసిపి కౌన్సిలర్

టిడిపిలో చేరుతున్న పరశురాం

హిందూపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ నుండి వైసిపిలో చేరిన 20వవార్డు మున్సిపల్‌కౌన్సిలర్ పరశురాం గురువారం మళ్లీ టిడిపిలో చేరారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీలో చేరిన పరశురాం 20వవార్డు కౌన్సిలర్ టికెట్ ఖరారు అయింది. అకస్మాత్తుగా ఆయన వైసిపి కండువా వేసుకుని ఆ వార్డు నుండి కౌన్సిలర్‌గా గెలుపొందారు. మరోసారి టిడిపిలో వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని తెలియడంతో గురువారం ఉదయం కొందరు పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో టిడిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిల్ విపక్షనేత డిఇ రమేష్‌కుమార్ అక్కడికి చేరుకుని పరశురాంకు రక్షణగా తన వెంట పిలుచుకని మోటర్‌సైకిల్‌లో ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయానికి తీసుకెళ్లారు. అనంతరం చిలమత్తూరు పర్యటనలో వున్న బాలకృష్ణ వద్దకు వెళ్లి టిడిపి కండువా వేసుకున్నాడు. అయితే టిడిపిలో ఎంత కాలం వుంటాడోనని మరలా వైసిపిలో చేరినా ఆశ్చర్యం లేదని పలువురు పేర్కొంటున్నారు.

వైసిపి కౌన్సిలర్ల ఖండన : వైసిపికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ పరశురాంను ప్రలోభాలకు గురిచేసి టిడిపిలో చేర్చుకున్నారని వైసిపి కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. కౌన్సిలర్లు ఆసిఫుల్లా, పార్వతీ నాగరాజు, శివకుమార్, లక్ష్మీమహేష్, రామచంద్ర, వెంకటనాగేంద్రబాబు, మల్లికార్జున, తదితరులు మాట్లాడుతూ హిందూపురం మున్సిపాలిటీలోని 38వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి 30 వార్డులు గెలుచుకుని సత్తా చూపితే కేవలం ఆరు వార్డులకే టిడిపి పరిమితమైందని గుర్తు చేశారు. ప్రజా బలంతో గెలవలేని టిడిపి ఈ తరహా ప్రలోభాలకు గురిచేసి వైసిపి కౌన్సిలర్లను చేర్చుకోవడం సరికాదని, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశాకే అతన్ని టిడిపిలో చేర్చుకునేలా ఎమ్మెల్యే బాలకృష్ణ నైతిక విలువలు పాటించి వుండాల్సి వుంది.

రాప్తాడు వైసీపీలో తిరుగుబాటు ప్రారంభమైంది

- పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరికీ పరిటాల కుటుంబం అండగా ఉంటుంది - మాజీ మంత్రిపరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత, వైకాపా నాయకులకు పార్టీలోకి ఆహ్వానిస్తున్న పరిటాల సునీత

అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో

వైసీపీలో తిరుగుబాటు ప్రారంభమైందని, ఆ పార్టీ నేతలు ఎమ్మెల్యేలను హెచ్చరించి.. టిడిపిలోకి వస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ పరిధిలో వైసీపీకి కీలకంగా ఉన్న చియ్యేడు గ్రామంలో వైసీపీ కీలక నేత చిన్న గోర్ల సాయినాథ్‌రెడ్డితోపాటు 40 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. తాము చేరింది నియోజకవర్గం అంతా తెలియాలన్న ఉద్దేశ్యంతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. మాజీ మంత్రి పరిటాల సునీత గ్రామానికి ఆహ్వానించి, వందలాది మంది శ్రేణుల మధ్య పార్టీలోకి చేరారు. గ్రామం మొత్త ం పసుపుమయంగా మార్చేసి ఒక విజయోత్సవ ర్యాలీని తలపించే విధంగా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాయినాథ్‌రెడ్డితోపాటు ఇతర నాయకులకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో పెద్ద కాటప్ప చందు, బాల కుళ్లాయప్ప, ఎ.పెద్దన్న, ఎ.సత్యనారాయణ, బుల్లే నరేంద్ర, కుమ్మరి ప్రకాష్, ఎం.నారాయణస్వామి, చిన్న వెంకట్రాముడు, బాలకదిరప్ప, బ్రహ్మచారి నరసింహులు, టి.పెద్దన్న, బి.విష్ణువర్ధన్, బి.వినోద్‌కుమార్, బుల్లె రామాంజినేయులు, బుల్లే నాగేంద్ర, దుబ్బమ్మ రామాంజినేయలు, బి.గోపాల్, తిమ్మన్నగారి నరసింహులు, తదితరులు పెద్ద ఎత్తున చేరారు. ఈసందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలే కాకుండా ఆ పార్టీ నేతలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రత్యేకించి రాప్తాడులో ఎమ్మెల్యే తోపుదుర్తి సోదరుల తీరుతో విసిగిపోయి ఎంతో అయిష్టంగా భయంతో ఆ పార్టీలో కొనసాగుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో చియ్యేడు గ్రామం నుంచి భారీ మెజార్టీ రావాలని, అప్పుడు ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు.

ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా

లబ్ధిదారుకు మెగా చెక్కు అందచేస్తున్న దీపిక, శాంతమ్మ , హాజరైన మహిళలు

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

వైఎస్ఆర్ ఆసరా పథకంతో మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుం దని హిందూపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక అన్నారు. నాల్గవ విడత వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణ ంలోని ఎంజిఎం పాఠశాల మైదానంలో కార ్యక్రమాన్ని నిర్వ హించా రు. ఈ సందర్భంగా లబ్దిదారులకు దీపిక, శాంతమ్మలు మెగా చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా నాల్గవ విడతలో 17,115 మంది లబ్దిదారులు 13.81 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింద న్నారు. 2019 ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాటను నెరవేర్చారని ఈ సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలన్నారు. మీ బిడ్డగా మీ అక్కగా మీ చెల్లిగా మీ ముందుకు వస్తున్న ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్య ర్థిగా నిలబడుతున్నాని నాకు ఒక అవకాశం ఇవ్వాలని హిందూపురం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుండి కష్టం మీ కాంపౌండ్ వాల్ తాకకుండా చూసుకు ంటానన్నారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు పెద్దపీట వేస్తూ ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎన్నడూలేని విధంగా హిందూపురం నుండి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులుగా మహిళలకు అవ కాశం కల్పించారన్నారు. నియోజకవర్గం ప్రజ ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపి అభ్య ర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ సమ స్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, రా ష్ట్ర రెడ్డి కార్పోరేషన్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, వైసిపి నాయకురాలు మధుమతి, మున్సి పల్‌చైర్‌పర్సన్ ఇం ద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, మున్సి పల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు, కౌన్సిలరు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలి

- అర్హత కలిగిన వారికి పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద లబ్ధి కలిగించేలా చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమావేశమైన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు కోసం పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన 47వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలక ప్రోత్సాహం అందించాలన్నారు. పారిశ్రామికవాడల్లో పరిశ్రమలకు కేటాయించిన స్థలాల్లో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి నెలా రాప్తాడులో స్థాపించబడే యూనిట్ల ప్రగతి నివేదికను సమర్పించాలని ఏపిఐఐసి జోనల్ మేనేజర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలో 2015-20 ఇండస్ట్రియల్ పాలసీలో 9 యూనిట్లకు గాను 83.69 లక్షల రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. 2020-23 ఇండస్ట్రియల్ పాలసీలో 8 యూనిట్లకు గాను 69.78 లక్షలు, జగనన్న బడుగు వికాసము కింద ఒక యూనిట్‌కు 12.79లక్షల రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదించారు. సింగిల్‌విండో పోర్టల్‌లో నవంబర్, 2023, డిసెంబర్ 2023 మరియు జనవరి 2024 నెలల్లో 75 దరఖాస్తులు రాగా అందులో 58 దరఖాస్తులు నిర్దేశించిన గడువులోగా ఆమోదించబడినవి, మిగిలినవి 17 దరఖాస్తులను గడువులోగా ఆమోదించాలని ఏపిఐసిబి మరియు ఫ్యాక్టరీస్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పిఎంఈజిపికి సంబంధించి 2023-24 ఆర్థిక సంవత ్సరంలో 1,037 దరఖాస్తులను వివిధ బ్యాంకులకు పంపించగా నిర్దేశించిన 246 యూనిట్లకు గాను 252 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయన్నారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం యొక్క ప్రగతిపై సమీక్ష :

ఈ సందర్భంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం యొక్క ప్రగతిపై జిల్లా కమిటి సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విశ్వకర్త యోజన పథకంపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 87,130 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన లబ్ధిదారులకు విశ్వకర్త యోజన కింద లబ్ధి కలిగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి నాగరాజరావు, ఏపిఐఐసి జెడ్ఎం సోనీ, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, ఏపిఎస్‌పిడిసిఎల్ ఏడి వివేకానందస్వామి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, బిసి కార్పోరేషనఖ్ ఈడి సుబ్రమణ్యం, ఏపిఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ మహేష్, ప్యాప్సి ప్రెసిడెంట్ శేషాంజనేయులు, ప్యాప్సియ ప్రతినిధి నాగరాజు, పరిశ్రమలశాఖ ఎడి రాజశేఖర్‌రెడ్డి, ఏపిపిసిబి ఈఈ కిషోర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పిఎం విశ్వకర్మ యోజన జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ మెంబర్లు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో జిల్లా అభివృద్ధే ప్రధాన అజెండా కావాలి

- అనంతపురం జిల్లా సమగ్రాభివృద్ధి ప్రత్యామ్నాయ విధానాలు పుస్తకావిష్కరణ - భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్టు) అనంతపురం జిల్లా కమిటీ

పుస్తక ఆవిష్కరణ సభలో మాట్లాడుతున్న మానవ హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ చంద్రశేఖర్, పుస్తక ఆవిష్కరణ సభలో పాల్గొన్న నేతలు

అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో

రానున్న ఎన్నికల్లో జిల్లా అభివృద్ధి ప్రధాన అజెండాగా మారాలని పలువురు ప్రముఖులు అభిప్రాయ పడ్డారు. సిపిఎం జిల్లా కమిటీ ప్రచురించిన అనంతపురం జిల్లా సమగ్రాభివృద్ధి ప్రత్యామ్నాయ విధానాలు పుస్తకావిష్కరణ సభ నేడు స్థానిక ఎన్జిఓ హోమ్లో జరిగింది. ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎం.చంద్రశేఖర్, నీటి రంగ నిపుణులు ఎస్.ఎం.బాషా, సామాజిక హక్కుల నాయకులు సత్యబోస్, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాంభూపాల్, మాజీ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, లలిత కళాపరిషత్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, డాక్టర్ వీరభద్రయ్య, డాక్టర్ ప్రసూన, మాజీ సైనిక ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు షేకన్న, రిటైర్డ్ తహశీల్దార్ జయరామప్ప, ఆర్టిసి ఉద్యోగుల సంఘం నాయకులు టిజిఎన్బరావు, రచయిత నానీల నాగేంద్ర, రాహుల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, వి.సావిత్రి, ఎస్.నాగేంద్రకుమార్, ఎం.బాలరంగయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా.గేయానంద్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాలు కీలకమైనవి. ఈ రంగాలన్నింటిలో అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడి ఉన్నది. ప్రభుత్వాల విధానాలు, ప్రపంచీకరణ నేపథ్యంలో వచ్చిన కొన్ని అవకాశాలు కొద్ది మ ందిని సంపన్నులుగా మార్చగా, అత్యధికమందిని తీవ్ర పేదరికంలోకి నెట్టాయి. ఈ పరిస్థితుల్లో అభివృద్ధికి దూరమైన గొంతులను, వారి బాధలను రానున్న ఎన్నికల అజెండాగా చేయడానికి సిపిఎం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే రోడ్లు, బ్రిడ్జిలు మాత్రమే కాదని మనిషఉ అభివృద్ధి చెందేందుకు ఏమి చేశామన్నదే నిజమైన అభివృద్ధి అని ఆ దిశగా పాలకులు ఆలోచించడం లేదన్నారు. ఎస్ఎం బాషా మాట్లాడుతూ.. జిల్లాలో సాగునీటి వనరులు అభివృద్ధి చేయకుండా ప్రతి ఎకరానికి నీరు ఇస్తామని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికే పాలకులను నిలదీయాలన్నారు. సత్యబోస్ మాట్లాడుతూ.. ప్రభుత్వాల విధానాల ద్వారా దళితులు విద్య, వైద్య, ఉపాధికి దూరమవుతున్నారన్నారు. వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. జిల్లాలో వ్యవసాయ తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. ఖనిజవనరులు విస్తారంగా ఉన్న వాటి ఆధారంగా పరిశ్రమలు నిర్మించలేదన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు, వారి పార్టీ నాయకులకు ఈ పుస్తకాన్ని అందజేస్తామన్నారు. దీనిపై వారి విధానం ప్రకటించాలని ప్రజల ద్వారా డిమాండ్ చేసే కార్యక్రమాలను చేపడుతామన్నారు.

ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శిలు వి.రామిరెడ్డి, ఆర్వి.నాయుడు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటనారాయణ, ముష్కిన్, కృష్ణమూర్తి, తరిమెల నాగరాజు, పోతులయ్య, రామాంజినమ్మ, మసూద్, ప్రకాష్, వలి, ముత్తుజా, ఇర్ఫాన్, సురేష్, పరమేష్, బద్రీష్ పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పక పాటించాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

హాజరైన వివిధ రాజకీయా పార్టీల ప్రతినిధులు, అధికారులు

శ్రీసత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త ప్రతినిధి:

కొత్తజిల్లాలో తొలిసారిగా జరుగుతున్న ఎన్నికలకు అందరి సహకారం ఉండాలని, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించి నిష్పక్షపాత పాదర్శక ఎన్నికలను నిర్వహజంచడంలో కలసి ముందుకుసాగుదామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ మాలనందు ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ అంశంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రమరణ అనంతరం సుమారు 30 వేల దరఖాస్తులు వచ్చాయని, వాటన్నింటిని త్వరగా పరిశీలించి పూర్తి చేసి పరిష్కరించాలని నియోజకవర్గ ఈఆర్ఓలను ఆదేశించారు. సత్యమైన, వాస్తవసమాచారంతో ఫిర్యాదులు ఉంటే వ్రాతపూర్వకంగా ఇవ్వాలని, క్లైమ్స్ తొలగించేందుకు ఖచ్చితంగా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్ళి వారి అనుమతితోనే తొలగించడం జరుగుతుందన్నారు. 18 యేళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా చర్యలు చేపట్టాలని, ఫారం 6,7,8పై పారదర్శక విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. తుదిజాబితా ప్రచురణ అనంతరం ఒకే ప్రాంతం నుండి ఎక్కువ తొలగింపులు వస్తున్నాయని, ఒకే వ్యక్తి పేరుతో రెండుమూడు చోట్ల ఓట్లు ఉన్నాయని, అలాగే డూప్లికేట్, డబుల్ ఓట్లు ఉన్నాయని, వాటిని సరిచేయాలని రాజకీయా పార్టీల ప్రతినిధులు కోరారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిచేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, ఇంకా ఏమైన సమస్యలు ఉంటే డిఇఓ, కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గోరంట్ల మాంటిసోరీ స్కూల్ నందు పుట్టపర్తి, కదిరి, ధర్మవరం నియోజకవర్గాల కౌంటింగ్‌కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని, లేపాక్షి మండలం చోళసము ద్రం సమీపంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు హిందూపురం, మడకశిర, పెనుకొండ, నియోజకవర్గాల కౌంటింగ్ ఉంటుందన్నారు. ఆయా నియోజకవర్గాల ప్రధాన కేంద్రాలలో ఇవిఎం భద్రపరచుట, రిసెప్షన్‌సెంటర్ స్థలాలను పరిశీలించడం జరిగిందని, వాటి జాబితాను ఎన్నికల కమీషన్‌కు పంపడం జరిగిందన్నారు. ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఈవిఎంలు, వివిపాట్‌లు భద్రపరచడం జరిగిందని, జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఈవిఎంలు ధర్మవరం నుండి ఇతర నియోజకవర్గాలకు తరలించే టప్పుడు ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలియజేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీల ప్రతినిధులు వెలిబుచ్చిన సందేహాలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, కలెక్టర్ కార్యాలయం ఎన్నికల విభాగా డిప్యూటీ తహశీల్దార్ మైనొద్దీన్, సిపిఐ వేమయ్య యాదవ్, సిపిఎం పి.గంగాధర్, టిడిపి ఎం.మనోహర్, వైఎస్ఆర్‌సిపి రాజా రెడ్డి, బిజెపి ఎస్.రామాంజినేయులు, కాంగ్రెస్ పి.గంగాధ్రి, జనసేన అబ్దుల్ ఖద్, బిఎస్పి సుబ్బరాయుడు, ఎఎపి డి.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రేపు అనంతపురం డీఈవో బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా బి.వరలక్ష్మిని నియామిస్తూ ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ మంగళవారం జీవోను జారీ చేసిన విషయం తెలిసిందే. అందుకు కమీషనర్ కూడా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం డీఈవో ఆఫీసులో ఏడిగా పనిచేస్తున్న వి.నాగరాజు ఇన్‌చార్జ్ డీఈవోగా పనిచేస్తున్నారు. డీఈవో పోస్టు గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉండటంతో అన్నమయ్య జిల్లా రాయచోటి డిప్యూటీ డీఈవోగా పనిచేస్తున్న బి.వరలక్ష్మికి డీఈవోగా పదోన్నతి కల్పిస్తూ అనంతపురం జిల్లాకు బదిలీ చేశారు. నూతన డీఈవో శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు ఆమె స్వయంగా గురువారం రాత్రి జిల్లా విద్యాశాఖ కార్యాలయంకు సమాచారం అందించారు. ఇన్‌ఛార్జ్ డీఈవో పాలన శనివారంతో ముగియనుంది.

శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

లేపాక్షి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలోని సిరివర ం గ్రామంలో దాదాపు 3 లక్షల రూపా యల వ్యయంతో ఏర్పాటు చేసిన శుద్ధజల ప్లాంట్‌ను హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సొంత ఖర్చుతో శుద్ధజల ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్లాంట్‌ను ఎమ్మెల్యే బాలకృష్ణ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ పాలనలో వేల కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇం దులో భాగంగానే హిందూపురం నియోజకవర్గం పరిధిలో కూడా తెలుగుదేశం పార్టీ పాలనలో అభివృద్ధి పనులు చేశామన్నారు. గ్రా మీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల రూపకల్పనకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందన్నారు. విద య, వైద్యం రంగాల్లో అభివృద్ధి తెలుగుదేశం పాలనలో జరిగిం దన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు హిందూపురం పట్టణంలో కూడా తాగునీటి సమస్య పరిష్కరించడానికి పలు శుద్ధ జల ప్లాంట్లు ఏర్పా టు చేశామని ఆయన తెలియచేశారు. ఈ కార ్యక్రమానికి ముందు సిరివార ం గ్రామంలోని కోడి రంగనాథస్వామి దేవాల యంలో విశేషపూజలు నిర్వ హించా రు. ఈ కార్య క్రమంలో అంబికా లక్ష్మినారాయణ, నాగరాజు, కొల్లకుంట అంజనప్ప, మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, రామాంజి నమ్మ సిరివారం కిష్టప్ప, మారుతిప్రసాద్, నాగలింగారెడ్డి, ఆవులరెడ్డి, కోడిపల్లి

స్విచ్ ఆన్ చేసి శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

నీరు పట్టిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

ఎంపిటిసి గంగాధర్, నాయకులు రామచంద్ర, ఈడిగ చంద్ర, ఈడిగ రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

04ATP08_04ATP08.qxd 08-02-2024 PM 11:22 Page 1

పార్టీ పటిష్టతకు కృషి చేయండి
- సెల్ఫీ విత్ బాలయ్యకు పోటాపోటీ

టిడిపిలో చేరుతున్న మైనార్టీలు

మైనార్టీ సెల్ కార్యదర్శిని అభినందిస్తున్న బాలయ్య

హిందూపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పట్టణంలోని జెవిఎస్ కళ్యాణమ ండప ంలో హిందూపురం మున్సిపల్ వార్డుల సమీక్ష సమావేశాలను గురువారం నిర్వహించారు. ఉదయం చిలమత్తూరు, లేపాక్షి మండలాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన అనంతరం ఈ సమీక్ష చేపట్టారు. గత నెల పర్యటనలో 30వార్డుల సమీక్షలు చేయగా మిగిలిన వార్డుల్లో ఈ రో జు స్థానిక నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు.

పార్టీ పటిష్టత కోసం ఇప్పటి నుండే వార్డుల్లో కష్టపడి పనిచేయాలని రానున్నది టిడిపి ప్రభు త్వ మేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ జెవి అని ల్‌కుమార్ నేతృత్వంలో 22వవార్డు వైసిపి కన్వీనర్ ఆదిల్, ఎంఐఎం అభ్యర్థ అక్బర్, 7వవార్డు వినయ్ మిత్ర బృందం తదితరులకు బాలకృష్ణ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా సమీక్షల సందర్భంగా అక్కడికి వచ్చిన కార్యకర్తలతో ఫోటోలు దిగేందుకు సెల్ఫీ విత్ బాలయ్య కార్యక్ర మం పోటా పోటీగా జరిగింది. అదేవిధంగా మై నార్టీ సెల్ అసెంబ్లీ కార్యదర్శిగా కొత్త గా నియమితుడైన నింకంపల్లి జబీవుల్లాను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్ యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, కౌన్సిలర్ రాఘ వేంద్ర, ఎమ్మెల్యే రాజకీయ కార్యదరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అనాధాశ్రమ విద్యార్థులకు సహకారాలు అందిస్తాం
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

తాడిపత్రికి చెందిన స్వామి రమణమహర్షి అనాధాశ్రమ విద్యార్థులు చే ట్టిన రోడ్ స్కేటింగ్ కోసం అవరసమైన సహాయ సహకారాలు అంది స్తామని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. గురువారం అనంతపు రంలోని కలెక్టరేట్‌ని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో తాడిపత్రి పట్టణానికి చెందిన స్వామి రమణమహర్షి అనాధాశ్రమంలో చదివే విద్యార్థులు జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనాధాశ్రమం విద్యా ర్థులు జిల్లాలో 750 కిలోమీటర్ల పాటు రోడ్ స్కేటింగ్ చేయనుండడం ఎంతో గొప్ప విషయమన్నారు. రోడ్ స్కేటింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా తాడిపత్రి రమణమహర్షి అనాధాశ్రమం సెక్రటరీ రమణమహేష్, స్కేటింగ్ కోచ్ బి.మధు మాట్లాడుతూ రమణ మహర్షి అనాధాశ్రమం విద్యార్థులు 7 మంది జిల్లాలో ఆగకుండా 750 కిలోమీటర్ల రోడ్ స్కేటింగ్‌ను ఈ నెల 12వతేదీన ఉదయం 5 గంటలకు తాడిపత్రిలో మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. తాడిపత్రి నుండి గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, అనంతపురం, లేపాక్షి, హిందూపురం, మడకశిర, ధర్మవరం మీదుగా తిరిగి తాడిపత్రికి రోడ్ స్కేటింగ్ చేరుకు ంటుందన్నా రు. ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లలను రక్షిద్దా ం, ప్లాస్టిక్ కవర్లను నిషేదిద్దాం, భూగర్భ జలాలను కాపాడుకుం దాం, అనాధలను ఆదరిద్దాం, బాల కార్మికులను నిరోదిద్దాం అనే నినాదాలతో రోడ్ స్కేటింగ్ చేపడతామన్నారు. దీని ద్వారా వజ్ర వరల్డ్ రికార్డు, హిందూ స్థాన్ రికార్డు, ఏషియన్ కాంటినెటల్ రికార్డు, వజ్ర నేషనల్ రికార్డులను నెలకొల్పాలని స్కేటింగ్ చేస్తున్నామని తెలిపారు. రోడ్ స్కేటిం గ్‌కు జిల్లా కలెక్టర్ సహాయ సహకారాలు అందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్కేటింగ్ సౌత్ జోన్ సెక్రటరీ ప్రతాప్, విద్యార్థులు ఇషాక్, యోగే ంద్ర, పృథ్వీ, రామచ్‌చరణ్, భార్గవ, శ్రీరామ్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

మత సామరస్యానికి ప్రతీక మసూద్ గాజీ స్వామి దర్గా
- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులు, నియోజకవర్గ సమన్వయ కర్త వీరాంజినేయులు

సీతారాముల పూజా కార్యక్రమంలో జొన్నలగడ్డ పద్మావతి

మసూద్ స్వామికి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు

శింగనమల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలిసిన హజరత్ సయ్యద్ సాలార్ మ సూద్ గాజీ దర్గా మత సామ రస్యానికి ప్రతీకగా నిలుస్తుం దని ఎమ్మెల్యే జొన్నలగడ్డ ప ద్మావతి పేర్కొన్నారు. గురు వారం ఆమె మండల కేంద్రం లోని ఆత్మారామ స్వామి దేవాల యాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మత సామరస్యానికి ప్రతీక అయిన మసూద్ గాజీ స్వామిని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, ని యోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు దర్శించుకుని స్వామి ఆశీ స్సులను పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహా దారులతో కలిసి మసూద్ స్వామి గాజికి కానుకలను తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్వి నూర్ మహ్మద్ ఇంటి వద్ద నుంచి చక్కెర పూలతో ఊరేగింపుగా వెళ్లి దర్గాలో పూజలు చేయి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హిందూ, ముస్లింలు కలిసి పెద్ద పండుగలా జరుపు కోవడం సంతోషంగాఉందన్నారు. ఈ కార్యక్ర మంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి ముస్లిం నాయకులు నూర్ మహ్మద్, లక్ష్మి నారాయణరెడ్డి, శివశ ంకర్‌రెడ్డి, నవీన్ కుమార్, వైస్ ఎంపిపి విజయ, ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, నాగవర్దన్‌రెడ్డి, ఎల్. నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని సన్మానిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ బీసీలకు అండగా ఉంటుంది
- మాజీ మంత్రి కాలవ

మాజీ మంత్రిని సన్మానిస్తున్న తెదేపా శ్రేణులు

గ్రామంలో జయహో బీసీ గర్జన నిర్వహిస్తున్న మాజీ మంత్రి

కణేకల్లు, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:

స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నుండి నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు చంద్రబాబు నా యుడు వరకు బీసీలకు అండగా నిలబడ్డారని, బీసీలకు ఎప్పు డు అండగా తెలుగుదేశం పార్టీ ఉం టుందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నా రు.

గురువారం మండల పరిధిలోని కళేకుర్తి గ్రామంలలో జయ హో బీసీ గర్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహి రంగ సభలో ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ హయాంలో బీసీ కులాల అభివృద్ధి కోసం ఎన్నో అభి వృద్ధి పథకాలు ప్రవేశపె ట్టింద న్నారు. బీసీలోన్లు ఇచ్చి అబి వృద్ధిని ఎంతగానో తోడ్పడింది తెలుగు దేశం పార్టీ మాత్రమే అన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రాగానే ఈ ఐదేళ్ల పాలనలో ఏఒక్క సబ్సీ డి రుణాలు కూడా బీసీలకు కానీ, ఏ కులాలకు కానీ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో బీసీకు లాల అభివృద్ధి చెందాలంటే 2024లో తెలుగుదేశం పార్టీ అధికాం ంలోకి రావడం ఎంతో అవశ్యకత ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలయిక ఈ రాష్ట్రా నికి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, మాజీ కన్వీనర్ సుదర్శన్, నాయకులు ఆనంద్ రాజులు, వేలూరు మరి యప్ప, శరభనగౌడ, నరేంద్ర బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ జీవిత ప్రతిభింబమే యాత్ర (2)
- ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జీవిత ప్రతిభింభమే యాత్ర-2 చిత్రమని వైసీపీ ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. యాత్ర-2 సినిమా విడుదలను పురస్కరించుకుని వైసీపీ ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఉన్న దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి సీఎం జగన్ మాస్కులను ధరించి యాత్ర-2 సినిమాకు సంఘీభావంగా సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ.. దివంగతనేత వైఎస్ఆర్ సీఎం జగన్ మో హన్‌రె డ్డిలా జీవితంలో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా దర్శకుడు రాఘవ్ యాత్ర -2 సినిమాను అద్భుతంగా తెరకెక్కించారన్నారు. నాటి కాంగ్రెస్, టిడిపి నేతలు జగనరాజకీయంగా ఎదుర్కొన లేక జరిపిన కుట్రలు, కుతంత్రాలను కళ్లకు కట్టేలా యాత్ర-2లో చూపించారన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబంతో చూడదగ్గ సినిమా అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటి వింగ్ రీజనల్ కోఆర్డినేటర్ సుధీర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రఘునాథరెడ్డి, నాయ కులు సుబ్బురాయల్, చంద్రమోహన్, సోషియల్ మీడియా జిల్లా కన్వీనర్ నరేంద్రనాథ్‌రెడ్డి, కో కన్వీనర్ బ్రహ్మనందరెడ్డి, నాయకులు వెంకటేష్, గోవర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీగా వెళ్తున్న ఐటి వింగ్ నేతలు

రెవిన్యూ సిబ్బందితో కమిషనర్ సమావేశం

అనంతపురం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త

నగరానికి సంబంధించి ఇంటి మరియు నీటి పన్నుపై డిమాండ్, కలెక్షన్స్ మరియు అరియర్స్ వివరాలను కమిషనర్ మేఘ స్వరూప్ రెవెన్యూ విభాగము వారి నుండి అడిగి తెలుసుకున్నారు. ఇంటి పన్ను, ఆస్తి పన్ను మరియు కొలాయి ఎన్ను సంవత్సరం డిమాండ్స్ గాను, టార్గెట్ పెట్టుకొని వాటిని అందుకునేందుకు కృషి చేయాలని రెవిన్యూ సిబ్బందిని హెచ్చరి ంచారు. అలాగే నగరంలోని క్లాక టవర్ కూడలిలో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌లో షాపులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో కాం ప్లెక్స్ పర్యవేక్షిస్తానని అక్కడి లోపాలు తన దృష్టికి వచ్చాయని,వెంటనే వాటిని సరిచేసుకోవాలని, అలాగే భారీగా బకాయిలు చెల్లించకుండా ఉన్న వారి వివరాలను అందించాలని తెలిపారు. ప్రజల నుండి వచ్చే సర్వీసు అభ్య ర్థనలను ఎప్పటికప్పుడు గడువులోపల పరిష్కరింపచేయాలని, ముఖ్యంగా వార్డు అడ్మిన్ కార్యదర్శుల పనితీరు, టాక్స్ కలెక్షన్‌లో వారికి నిర్దేశించిన పనులపై సంబంధిత రెవి న్యూ ఇన్‌స్పెక్టర్లు విధిగా వివరాలను అందజేయా లని తెలిపారు. గత ఏడా దితో పోలిస్తే ఈ సంవత్స రపు పన్ను వసూళ్లు చాలా తక్కువగా ఉన్నాయ ని దీనిపై అడ్మిన్, కార్య దర్శులు మరియు ఆర్.ఐ.ల పనితీరు ఎలా ఉందో అర్థమ వుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆర్.ఓ.-1 సుజాత, ఆర్.ఓ.-2 సతీష్‌కుమార్ మరియు ఆర్.ఐ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న నగర కమిషనర్

వివక్షతకు తావులేకుండా సంక్షేమ పథకాలు
- అక్క చెల్లెమ్మలను మోసం చేసిన చంద్రబాబు - వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో డిఎస్ మగ్బుల్ అహ్మద్

కదిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

వివక్షతకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త డిఎస్.మగ్బుల్ అహ్మద్ తెలిపారు. గురువారం పట్టణంలోని పిబిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ ఆసరా నిధులను విడుదల చేశార న్నారు. అక్కా చెల్లెమ్మల ముఖాల్లో చిరునవ్వు చూడటమే జగనన్న లక్ష్యమ న్నారు. పచ్చి అపద్దాలు చెప్పిన చంద్రబాబు ద్వాక్రా రుణాలు మాఫీ చేస్తామ ని అక్కా చెల్లెమ్మలను మోసం చేశారన్నారు. గతంలో ఏనాడూ లేని విధంగా కనీ విని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్న ఘనత చరిత్ర వైకాపాకే దక్కుతుందన్నారు. ఒకవైపు సంక్షమ్రం, మ రోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా రన్నారు. డిపి టి పద్ధతి ద్వారా లబ్దిదారుల ఆకౌంట్లకు నేరుగా డబ్బులు జమా అవుతున్నాయని తెలి పారు. వైకాపా రాష్ట్ర సిఈ సీ సభ్యులు పోల శ్రీనివాసులు రెడ్డి, వజ్రభా స్కర్‌రెడ్డి, మున్సి పల్ చైర్‌పర్సన్ నజిము న్నీసా సాధిక్, వైకాపా నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైకాపా సమన్వయ కర్త డిఎస్.మగ్బుల్ అహ్మద్

మత్తుపదార్థాలను నిర్మూలిద్దాం - ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం
- అనంతపురం జిల్లా కార్యాలయంలో పోస్టర్లు ఆవిష్కరణ

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మత్తు పదార్థాలను నిర్మూలించి ఉత్తమ సమాజాన్ని స్థాపించేలా ఈ నెల 8వతేదీ నుండి 18న తేదీ వరకు ఏపి జమాఅతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉద్యమం చేపట్టినట్లు అనంతపురం జిల్లా అధ్యక్షులు రఫీ తెలిపా రు. గురవారం జమాఅతే ఇస్తామీ హింద్ జిల్లా కార్యాలయంలో ఉద్యమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లా డు తూ మత్తు పదార్థాలను సేవించడం వల్ల అరోగ్య సమస్యలు తలెత్తు తా య న్నారు. వారి కుటుంబాలు, జీవితాలు నాశనమవుతాయన్నారు. యువ త మత్తు పదార్థాలకు అలవాటు పడితే వారి బంగారు భవిష్యత్తు నాశనం అవు తుందన్నారు. మత్తు పదార్థాలను నిర్మూలించి ఉత్తమ సమాజ నిర్మాణా నికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల ఎలాంటి దుష్ఫరిణామాలు ఎదురవుతాయన్నదానిపై ప్రజ లకు అవగాహన కల్పిస్తామ న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క రూ పాల్గొని విజయవ ంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో అనంత పురం నగ ర అధ్యక్షులు నవాజ్‌అహ్మద్, స భ్యులు యాసీర్, ముజఫర్, జీలాన్, హాజీపీరా, కార్యకర్తలు ఎజాజ్, ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గంజాయి సాగునిందితుడికి 4 యేళ్ళ కఠిన కారాగార శిక్ష

పుట్టపర్తి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త

గంజాయి సాగుచేసిన నిందితుడికి 1వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి 4 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల జరిమాన విధించినట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి. ఎస్.వి.మాధవ రెడ్డి తెలియజేశారు.

జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమీషనర్ టి.విజయశేఖర్ ఆదేశాల మేరకు పరిగి మండలం, ఎర్రగుంట పంచాయతీ నేతలపల్లికి చెం దిన వై.నారాయణప్ప (48) తన వ్యవసాయ పొలంలో గంజాయి మొక్కల పెంచుతున్నట్లు గుర్తించి మడకశిర ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 2019 సెప్టెం బర్ 14వ తేదిన కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబ ంధించి పరిగి తహశీల్దార్ సౌభాగ్యలక్ష్మి కూడా పర్యవేక్షించారని, ఈ కేసు 2019 నుండి ఇప్పటి వరకు క్రైం నెంబర్ 230/2019 కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచడం జరిగిందన్నారు. ఈ కేసు అడిషనల్ పబ్లిక్ డిస్టిక్ సెషన్స్ కోర్టు నందు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపవరం లక్ష్మి నారా యణ రెడ్డి కేసు వాదించగా, ఫస్ట్ అడిసనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు, అనంతపురం ఇన్‌చార్జ్ ఫ్యామిటీ కోర్టు జడ్జి హరిత తీర్పు ఇవ్వడం జరిగిం దని, నిందితునికి 4 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10 వేల జరిమాన విధించినట్లు ఎక్సైజ్ సిఐ అన్నపూర్ణ తెలిపారు. గంజాయి సాగు చేసిన, అమ్మినా, సేవించిన ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి హెచ్చరించారు. నిందితుడికి శిక్షపడేలా చేసి అధికారులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

24 మంది ఎస్ఐల బదిలీలు : శ్రీసత్యసాయి జిల్లాలో పని చేస్తున్న 21 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల బదిలీలలో బాగంగా జిల్లా నందు ఎస్ఐలను ఈ మేరకు బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

ఇన్‌చార్జ్ ఎంపిడిఓలుగా 8 మంది నియామకం

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఖాళీగా ఉన్న 8 మండలాలకు ఎంపిడిఓలను నియమిస్తూ జడ్పి సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని బొమ్మనహాళ్ ఎంపిడిఓగా అక్కడ ఈఓఆర్డిగా పని చేస్తున్న విజయమ్మ, కణేకల్లు ఎంపిడిఓగా అదే మండల ఈఓఆర్డిగా పని చేస్తున్న గూడెన్న, గార్లదిన్నె ఎంపిడిఓగా అదే మండల ఈఓఆర్డిగా పని చేస్తున్న వెంకట లక్ష్మిమ్మ, అమడగూరు ఎంపిడిఓగా పుట్టపర్తి ఈఓఆర్డి అశోక్‌కుమార్‌రెడ్డి, కొత్తచెరువు మండల ఎంపిడిఓగా అదే మండలంలో ఈఓఆర్డిగా పని చేస్తున్న సిద్దారెడ్డి, చిలమత్తూరు ఎంపిడిఓగా ఏఓగా పని చేస్తున్న రామ్‌కుమార్, రొద్దం ఎంపిడిఓగా అదే మండలంలో ఈఓఆర్డిగా పని చేస్తున్న కేశవరెడ్డి, రొళ్ల ఎంపిడిఓగా అదే మండలంలో పని చేస్తున్న ఏఓగా పనిచేస్తున్న ప్రసాద్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

03ATP08_03ATP08.qxd 08-02-2024 PM 11:40 Page 1

గిరిజనలకు ఏ ఆపద వచ్చినా పరిష్కరించేందుకు ఎస్టీ కమీషన్ కృషి

సింగంపల్లి తాండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- ఎస్టీ కమీషన్ వడిత్యా శంకర్‌నాయక్

మాట్లాడుతున్న ఎస్టీ కమీషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్

ఎస్టీ కమీషన్ సభ్యుడుకు గ్రామ సమ స్యలును తెలుపుతున్న గ్రామ మహిళలు

ఆత్మకూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

సింగంపల్లి తాండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మండల పరిధిలోని సింగంపల్లి తాండాలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ పర్యటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్థులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న అభివృద్ధి పను లు గురించి,నాడు-నేడు పనులు,ఉపాధి పనులు,అంగన్వాడి కేంద్రం ,ప్రాథమిక పాఠశాల పనితీరు,ఇతర పథకాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజ నులకు ఏదైనా ఆపద,సమస్య వస్తే పరిష్కరించేందుకు ఎస్టీ కమీషన్ కృషి చేస్తుం దన్నారు. అధికారులు మానవీయ కోణంలో సహృదయంతో ప్రజలకు మంచి చేయ డానికి వారి సంక్షేమానికి,జీవన ప్రమాణాలు పెరిగిందుకు కృషిచేయా లన్నా రు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజ లకు 2 లక్షల 53 వేల కోట్ల రూపాయాలు వారి బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయడం జరిగిందన్నారు.జగనన్న సీఎం అయ్యాక గిరిజన సంక్షేమం కోసం 20వేల కోట్లు రూపా యాలు ఖర్చు చేశారన్నారు.పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీ కింద వైద్యం అందించటకు 25 లక్షల రూపాయాల వరకు పెంచడం జరిగిందన్నారు.జగనన్న ప్రభు త్వ ం సచివాలయల వ్యవస్థ ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేస్తుం దన్నారు .ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకో వాల న్నారు.గ్రామంలో కొత్త గా స్మశాన వాటిక ఏర్పాటు,తాగునీరు సమస్య, వి ద్యుత్ సరఫరా తది తర సమస్య లు గ్రామంలో మా దృష్టికి వచ్చిన సమస్య లను దశల వారీగా ఒక్కొక్కటి అధికారులు పరిష్కరించాలని కోరారు.ఈ కార్య క్రమంలో డిటిడబ్ల్యూఓ రామాంజి నేయులు,తహశీల్దార్ పరమేశ్వర స్వామి, ఎంపిడిఓ దశరథ రామయ్య, జుగ్రామ సర్పంచ్ వెంకటేష్ నాయక్, పంచా యితీ రాజ్ ఇంజనీరు పార్థసారధి,వైద్యధికారి షబీహా సుల్తాన్ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించి అభివృద్ధికి తోడ్పాటును అందించండి

- పట్టణ ప్రముఖులు వ్యాపారస్థులతో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పామిడి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త

వైసీపీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అభివృద్ధి శూన్యంగా మారిందని అందువల్ల ప్రజలంతా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడుతూ టిడిపిని గెలిపించి అభివృద్ధికి తోడ్పా టును అందించాలని గుంతకల్లు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ గురువారం పట్టణంలో పర్యటించి పలువురు ప్రముఖులు, వ్యాపారస్థులు, టిడిపి సీనియర్ నాయ కులతో సమావేశమయ్యారు. అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ సమస్యలు, అభివృద్ధి, ప్రస్తుత రాజకీయాలపై ఆరా తీశారు. రాజకీయ సమీకరణలు, రాబోవు ఎన్నికలపైన చర్చించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యంగా మారిందని నియంతలా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దనార్జనే ద్యేయంగా వ్యవహరిస్తూ ప్రజాసంక్షేమాన్ని గాలికొది లారని విమర్శించారు. చంద్రబాబునాయుడు మరోసారి ముఖ్యమంత్రి కావట ం ద్వారానే ఆంధ్రప్రదేశ్ అభివృ ద్ధి అన్నివర్గాల అభ్యున్నతి సాధ్యం అవు తుందని అందువల్ల ప్రజాసంక్షేమం రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టిడిపిని గెలిపించాలని మాజీ ఎమ్మెలే ్య జితేంద్రగౌడ్ కోరారు. ఈకార్యక్ర మంలో టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జింకల రామకృష్ణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం.హెచ్. లక్ష్మి నారాయణరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివా సరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌పీర, మైనార్టీ విభా గం జిల్లా ప్రధాన కార్యదర్శి మహ మ్మద్‌రఫీ, పట్టణ కన్వీనర్ కొట్టం మాలిక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జింకల సంజీవకుమార్, నాయకులు పల్లె శ్రీనివాసులు, కరూరు శివశంకర్, రమేష్ గౌడ్, శ్రీరాములు, వెంకటేష్, రమణ్‌రావు, బాషా, నాగార్జున, రామా ంజనే యులు, నారాయణ, వెంకట రమణ, దేవదాసు, రవి, వెంకటప్ప, మహానంద, కేశప్ప, హనుమంతు, సురేంద్ర, వన్నూర్, దాదా, హనుమంతు, ఓబుళేసు, రవి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్థుడితో మాట్లాడుతున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

మహిళలపై దాడులను అరికట్టాలని కలెక్టరేట్ ముందు ఒక్క రోజు దీక్ష

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఎమ్మార్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వాతంత్ర్యకుమారి ఆధ్వర్యంలో గురువారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన ఒక్కరోజు దీక్షకు ప్రజాసంఘాలు మహిళ కమిటీలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆమె మాట్లాడుతూ.. దేశంలో రాష్ట్రంలో మహిళలపై ఏదో ఒక చోట అత్యాచా రాలు, హత్యలు, మానభంగాలు, వరకట్న వేదింపులు జరుగుతూనే ఉన్నా యని, ఈ అరాచకాలకు నిరసనగ ఒక్క రోజు దీక్ష చేపట్టినామని ఎమ్మార్పి ఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వాతంత్య్ర కుమారి తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. ఎన్ని చట్టాలు ఉన్నా మహిళల రక్షణ విషయంలో ప్రభుత్వా లు విఫలమవు తున్నాయని అన్నారు.

ఎన్నికల సమయంలో మహిళలకు రక్షణగా నేనున్నానని చెప్పుకునే పాలకులు అధికారం వచ్చాక ఏమి జరిగినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ దీక్ష శిబిరంలో మహిళా అధ్యక్షు రాలు స్వాతంత్రకుమారితోపాటు మహిళ నాయకురాలు హుస్సేన్‌బి లక్ష్మిదేవి, కృష్ణవేణి, ఈశ్వరమ్మ, జయమ్మ, కవిత వరలమ్మ వారితోపాటు వివిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, కాం గ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివరంపేట ఆంజినేయులు, ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త సామ్రాట్ కెవి మధు బ్రహ్మసముద్రం తిప్పేస్వామి, ఎమ్మార్పి ఎస్ జిల్లాప్ర ధాన కార్యదర్శి రేకులకుంట రామాం జినేయులు శ్రీరాములు, ఎంఎస్సీ సీనియర్ నాయకులు నిషార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేస్తున్న దృశ్యం

మసూద్ గాజీ స్వామికి చద్దర్ సమర్పించిన దండు శ్రీనివాసులు

మసూద్ స్వామి పూజా కార్యక్రమంలో దండు శ్రీనివాసులు

శింగనమల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దర్గాలో హజరత్ సయ్యద్ సాలార్ మ సూద్ గాజీ ఉరుసు సందర్భ ంగా, చిన్న కాలువ వీధిలోని బాదుల్లా సాహెబ్ పీర్ల మకానం, మహబూబ్ సుబహాని కట్ట వద్ద గురువారం తెలుగు యువత రా ష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీని వాసులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యే కంగా తయారు చేసిన చద్దర్, గ్రామంలోని పుర వీధుల గుండా మసూద్ స్వామికి సమర్పించారు. ఈసందర్భంగా మసూద్ స్వామికిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ప్రజ లకు పాడి పంటలు బాగా పండి, రైతులు, కార్మికులు, కర్షకులకు స్వామి వా రి ఆశీస్సులు ఉండాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి నారా చం ద్రబాబునాయుడు కావాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతర ం అమ్మాజాన్ ఆశీస్సులను కూడా ఆయన తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాప్తాడు నూతన ఎంపిడిఓగా గీతవాణి

బాధ్యతలు స్వీకరిస్తున్న నూతన ఎంపిడిఓ గీత వాణి

రాప్తాడు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

రాప్తాడు నూతన ఎంపిడిఓగా గీతా వాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా కర్నూలు జిల్లా ఆధోని మం డలం నుంచి బదిలీ అయ్యారు. ఇక్కడ పని చేసిన సాల్మన్‌రాజ్ వైఎస్ఆర్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. నూతన ఎంపిడిఓ గీత వాణి మాట్లా డుతూ.. ఎన్నికలు పారదర్శకంగా జరి గేందు కు, మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దేం దుకు కృషి చేస్తానన్నారు. ఉద్యోగులను సమ న్వయం చేసుకొనిముందుకు వెళతామన్నారు.

యేసు ప్రభువు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహేమ్యా నాగరాజు

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:

యేసు ప్రభువు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహేమ్యా నాగరాజు,పాస్టర్ బైబిల్ టీచర్ నరేష్‌బాబు తెలిపారు.అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 44వ సర్వసభ్య సమావేశం గురువారం రాచానపల్లి పంచాయితీలోని యేసు కృపా మందిరంలో అసోసియేషన్ అధ్యక్షులు రెవ.రెడ్డివారి నెహేమ్యా నాగరాజు అధ్యక్షత పాస్టర్ పి.మార్క్ ప్రార్థనతో కార్యక్రమం నిర్వహించిగా దైవజనులు పాటలు పాడి దేవుని స్తుతించారు.స్థానిక కాపరి పాస్టర్ నవీన్, పాస్టర్ లీనా దేబోరా ఆరాధన చేశారు. ముఖ్య ప్రసంగీకులు రెవ. బైబిల్ టీచర్ కె.నరేష్‌బాబు వాక్య పరిచయం గావించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తుబోధించిన7అం శాలుఅయిన ప్రార్థనవీరుడు, మార్గోపదేశకుడు,ధర్మోపదేశకుడు,, ప్రవక్త,క్రీస్తు ఖైదీ,సంఘ స్థాపకుడు అలాగే ప్రార్థనే కుటుంబ పోషణలోను ప్రాముఖ్యమైనదన్నారు .మోషే దర్శన ము కలిగి దేవుని పిలుపును అందుకొని చరిచర్యలు జరగడంతో ఆయన పరిచర్యలో అనేక అద్భుతాలు సూచక క్రియలు జరిగి దేవుని మీద ఆధారపడి దేవుడిచ్చిన తలాంతులను వ్యాపారము చేయక దేవుని నామ మహిమార్థం దేవజనుల కొరకు ఉపయో గించాలన్నారు. అనంతరం జనవరి15న నిర్వహించిన బైబిల్ క్వీజ్ 2024 విజేతలకు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున మొదటి విజేతగా నిలిచిన హైద రాబాద్‌కు చెందిన దేశి రాజేం ద్రకు రూ.30 వేలు,రెం డొవ విజేతగా నిలిచిన వరంగ ల్‌కు చెందిన మనోజ్‌కు రూ.15 వేలు,మూడొవ విజేతగా నిలిచిన అనంత పురంకు చెందిన ఆశ్రీత మేరీకి రూ.7500 నగదు బహుమానంగా అందజేశారు .అనంతరం ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మార్క్,కార్యదర్శి ఆనంద్,జాయింట్ కార్యదర్శి మనష్షే, ట్రెజరర్ జీవన్ బాబు, సభ్యులు ఎం.రూఫస్,గౌరవ సలహాదారులు చల్లా కిషోర్ చౌదరి,వీరేష్ అధిక సంఖ్యలో దైవసేవకులు పాల్గొన్నారు.

బైబిల్ క్విజ్ పోటీలో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం.

ఆర్జెడికు శుభాకాంక్షలు

ఆర్జెడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 8 ప్రభాతవార్త

పాఠశాల విద్యాశాఖ కడప ఆర్జెడిగా బాధ్యతలు స్వీకరించిన రాఘవరెడ్డిని గురువారం ఎంఈ ఓ-2 సంఘం అనంత పురం జిల్లా అధ్యక్షులు భవాని శంకర్, ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు తారా చంద్రనాయక్, సీనియర్ ఎంఈఓ జయనాయక్, పెద్దప ప్పూరు ఎంఈఓ-2 ఓబుళపతి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పూలమా లలు, శాలువాతో సత్కరించారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రాఘవరెడ్డికి ఘన సన్మానం

అనంతపురం న్యూటౌన్, జనవరి 8 ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రాఘవరెడ్డిని గురువారం ఎంఈఓ-2 సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు భవాని శంకర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడంలో రాఘవరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయనాయక్, పెద్దప ప్పూరు ఎంఈఓ-2 ఓబుళపతి, సీనియర్ ఎంఈఓ ఆనంద్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు తారా చంద్రనాయక్, సీనియర్ ఎంఈఓ జయనాయక్, పెద్దప ప్పూరు ఎంఈఓ-2 ఓబుళపతి, ఎంఈఓ-1 ఓబులేసు, ఎంఈఓ-2 ఆనంద్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు తారా చంద్రనాయక్, సీనియర్ ఎంఈఓ జయనాయక్, పెద్దప ప్పూరు ఎంఈఓ-2 ఓబుళపతి కలిసి రాఘవరెడ్డిని ఘనంగా సన్మానించారు.

నాయకులతో కలసి యాత్ర2 సినిమాను చూసిన సర్పంచ్ అంజినేయులు యాదవ్

యాత్ర2 సినిమాకు వెళ్ళిన సర్పంచ్ అంజినేయులు యాదవ్.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 08ప్రభాతవార్త:

దిగంత నేత డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఆకాల మరణం తరువాత వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి ఒంటరిని చేసి టిడిపి. కాంగ్రెస్ పార్టీలు కుట్ర చేసి ఏవి ధంగా వేధింపులకు గురి చేసి జైలుకు పంపి జైలు జీవితం తరు వాత ఆయన పాదయాత్ర చేసి ప్రజలకు ఏవిధంగా చేరువయ్యాయి.ఎన్నికల్లో గెలిచి వైఎస్సార్ అడుగు జాడల్లో ముందుకు సాగుతూ ఆయన ఆశయాల సాధన కోసం కీషి చేసిన తీరుకు అద్దం పట్టే విధంగా తీసిన యాత్ర2 సినిమాకు నియోజకవర్గంలోని రాచానపల్లి పంచాయితీ వైకాపా నాయకులు,కార్యకర్తలతో కలసి గురువారం గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్ వెళ్ళి సినిమాను తిలకించారు.

మాజీ మంత్రిని పరిటాల సునీతను శుభకార్యానికి ఆహ్వానించిన హ్యాపీ ఈవెంట్స్ అధినేత

మాజీ మంత్రి పరిటాల సునీతను ఆహ్వా నిస్తున్న హ్యాపీ ఈవెంట్స్ అధినేత యశ్వంత్

అనంతపురం కల్చరల్, జనవరి 8 ప్రభాతవార్త

హ్యాపీ ఈవెంట్స్ అధినేత యశ్వంత్ సోదరి నిశ్చితార్థ వేడు కకు పలువురు సినీ ప్రము ఖులు, వివిధ పార్టీలకుచెం దిన రాజకీ య నాయకులు హాజరు కాను న్నారు. ఈ నెల 10వ తేదిన శని వారం సాయంత్రం తాడిపత్రి దివా కర్ మున్సిపల్ ఆడిటోరి యంలో అంగరంగ వైభవంగా సంజీవనా యుడు, శశికల దంపతుల కుమార్తె సుజిత నాయుడు నిశ్చితార్థ మహోత్స వం జరగనుంది. నూతన వధువరు లను ఆశీర్వదించేందుకు పలువురు సినీ ప్రముఖులు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు హాజరు కాను న్నారు. అందులో భాగంగా గురువారం హ్యాపీ ఈవెంట్స్ అధినేత యశ్వంత్ అనంతపురం నగరంలో పలువురు రాజకీయ నాయకులు, జిల్లా స్థాయి అధికారులను కలిసి నిశ్చితా ర్థ మహో త్సవానికి హాజరు కావాలని ఆహ్వానిం చారు.

గుర్తింపు కార్డులు అందజేత

గుర్తింపు కార్డులు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 8 ప్రభాతవార్త

నగరంలోని బిసి సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో గురువారం ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన 70 మంది నాయీబ్రాహ్మ ణ వాయిద్య కళాకారులకు గుర్తిం పు కార్డులను ఏపి నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్లు ఎం.శ్రీనివాసులు, యల్లనూరు ప్రసాద్ సమక్షంలో డిడి కుష్మా కొఠారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. నీయీబ్రాహ్మణులైన వాయిద్య కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తెలియజేశారు.

అంకెల్లో సంక్షేమం.. ఊహల్లో అభివృద్ధి

- బుగ్గన బడ్జెట్ చేస్తూ ఎవరైనా ఇదే చెబుతారు

- ఎన్నికల ముందు కూడా మోసపూరిత బడ్జెట్టేనా..?

- మీకు ఎప్పటికీ ఇదే చివరి బడ్జెట్ అవుతుంది

- ఏపి బడ్జెట్‌పై ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు



మాట్లాడుతున్న ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో

ఏపి బడ్జెట్ చూస్తే.. అంకెల్లో సంక్షే మం.. ఊహల్లో అభివృద్ధి కనిపిస్తోం దని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యాని ంచారు. బుధవారం అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశ పెట్టిన 2023-24 వార్షిక బడ్జెట్ ఎన్నికల స్టంట్‌గా ఉందన్నారు. అనంతపుం ంలోని తన నివాసంలో శ్రీరామ్ మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ ఎన్నికల ప్రచారం కోసం బడ్జెట్ ప్రవేశ పెట్టినట్లు ఉన్నారన్నారు. అప్పులు చేసి డబ్బులు పంచితే, అది పేదరిక నిర్మూలన అవుతుందా అని ప్రశ్నించారు. మీ హయాంలో పేదరికం తగ్గిందన్నది నిజం అయితే.. ఎంత మంది పేదరికం నుంచి మధ్య తరగతి స్థాయికి వచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలా అన్ని వర్గాలను మభ్య పెడుతూ మరోసారి మోసానికి శ్రీకారం చుట్టారన్నారు. అయితే ప్రజలు ఆ బడ్జెట్‌తోపాటు ప్రభుత్వాన్ని కూడా నమ్మకడం లేదని, వీరికి ఇదే చివరి బడ్జెట్ అవుతుందని శ్రీరామ్ వ్యాఖ్యానించారు.

అకౌంట్ టెస్ట్‌కు దరఖాస్తులు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు అకౌంట్ టె స్ట్ (పేపర్-2), (పేపర్-2) కోసం ఈ నెల 8వ తేది నుంచి దరఖాస్తులు చేసుకోవాలని ఇన్‌చార్జ్ డిఈఓ వి.నాగరాజు, ఏసి గోవిందనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీజు వివరాలు అభ్యర్థులు వెబ్‌సైట్‌లో దరఖాస్తు సమర్పించడం, పరీక్ష రుసుమును గేట్‌వే పద్ధతి ద్వారా చేసుకోవాలన్నారు. రెండు పేపర్లకు పరీక్ష రుసుము రూ.150 చెల్లించాలని, ఒక పేపర్ రూ.100 చెల్లించాల న్నారు. ఈ నెల 17వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆలస్యము రుసుము రూ.60లతో ఈనెల 22లోగా చెల్లించాలన్నారు. నమోదు చేసిన అప్లికేషన్‌ను ఈ నెల తేది 23వ తేదిలోగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పిం చాలన్నారు.

పట్టాదారు పాసుపుస్తకం పోయినది

నా పేరు ఎన్.రామాంజనేయులు, తండ్రి పెద్ద పమ్మారప్ప, పామిడి గ్రామం మరియు మండలం, అనంతపురం జిల్లా. నా పేరు మీద పామిడి పొలం సర్వే నెంబరు 282లో 72 సెంట్ల విస్తీర్ణం గల పొలం ఖాతా నెంబరు 1422 కలదు. ఇటీవల బ్యాంకుకు పనిమీద వెళ్ళినప్పుడు పట్టాదారు పాసుపుస్తకం పోయినది. కావున నా పట్టాదారు పాసుపుస్తకం ఎవరికైనా దొరికిన యెడల 9949696455 నెంబరుకు తెలియజేసి ఇవ్వాలని కోరుచున్నాము.

బడ్జెట్‌లో ప్రభుత్వ స్కూళ్ల సబళీకరణకు ప్రాధాన్యమివ్వండి

ప్రత్యేక తహసీల్దార్ ప్రభాకర్‌భట్‌కు వినతి పత్రం అందజేస్తున్న కర్ణాటక రాష్ట్ర పాఠశాలల అభవృద్ధి సమన్వయవేదిక జిల్లా సమితి పదాధికారులు

బళ్లారి, ఫిబ్రవరి08, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వచ్చే బడ్జెట్‌లో ప్రభుత్వ పాఠశాలల సబళీకరణకు ప్రత్యేక నిధులను కేటాయించాలని కర్ణాటక రాష్ట్ర పాఠశాలల అభివృద్ధి, ఉన్నత బాధ్యత సమితిల సమన్వయవేదిక జిల్లా సమితి డిమాండ్ చేసింది. రాష్ట్ర ముఖ్య మంత్రికి రాసిన వినతి పత్రాన్ని జిల్లాధికారి కార్యాలయం ప్రత్యేక తహసీల్దార్ ప్రభాకర్‌భట్‌కు గురువారంనాడు వినతి పత్రం అందజేసిన సమితి అధ్యక్షుడు జె.వి.మంజునాథ్ తదితరులు రోజురోజుకి ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సౌకర్యాలు, రెగ్యులర్ టీచర్ల కొరతతో నాణ్యతతో కూడిన విద్యను అందించేందుకు అనేక సంకష్టాలు విద్యార్థులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొన్నదని, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నది. సామాజిక న్యాయాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని కూటమి వ్యవస్థలో తాము ప్రతిపాదిస్తున్న కర్ణాటక అభివృద్ధి, సేవారంగమైనా విద్యకు హెచ్చు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు మాత్రమే జన సామాన్యులకు సంజీవనిలా పని చేస్తాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు సబళీకరణ పరచడం ద్వారా ప్రతి పాఠశాలను ఉన్నతస్థాయిలో అభివృద్ధి పరిచి పిల్లలందరికీ సమానంగా నాణ్యతతో కూడిన విద్యను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో పదాధికారులు రమణప్పభజంత్రీ, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఎస్‌డీఎంసీ అధ్యక్షులు యు.వెంకటేష్, హుసేన్‌సాబ్, తిప్పేస్వామి, నాగరాజుగౌడ తదితర పదాధికారులు పాల్గొన్నారు.

'గామి'.. మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతి...

మాస్ కా దాస్ విశ్వక్ సేన్, విద్యాధర్ కాగిత దర్శకత్వంలో విశ్వక్‌సేన్ చేస్తున్నప్రతిష్టాత్మక చిత్రం గామి.. కారీనతక్ కుల్ట్ క్రియేషన్స్ పై కార్తీక్ శబరీష్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ అడ్వెంచర్‌డ్రామాను వి.సెల్యులాయిడ్ సమర్పిస్తోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. ఈచిత్రం మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది. విశ్వక్ సేన్ మాట్లాడుతూ, వారణాసిలోనగామి షూటింగ్ చేస్తున్నపుడు ఫోన్‌లో ఫలక్‌నామా దాస్‌టీజర్ ఎడిట్ చేస్తుండేవాడినని, దర్శకుడు విద్యాధర్ గామి కోసం చాలా రీసెర్చ్‌చేశారన్నారు. సినిమాలోని ప్రతి ఎలిమెంట్ గురించి చాలా లోగుగా రాసుకున్నాడని అన్నారు. ఈసినిమా మొదలు పెట్టినపుడు

సమయం పడుతుందని తెలుసు అని అన్నారు. దాదాపు నాలుగున్నరేళ్లపాటు చేశామన్నారు. ఇంత సమయం ఇచ్చాంకాబట్టి మంచి సీజీని రాబట్టుకున్నామని తెలిపారు. ఈసినిమా కోసం కష్టపడ్డామని, అయితే అవేమీ గుర్తులేవన్నారు.. అయితే నిజంగానే కుంభమేళాలో ఒకరిద్దరు నేను అఘోర అనుకోని ధర్మం చేశారన్నారు.. వారణాసిలోన చలికి వణుకుతూ ఓ మూలకూర్చునప్పుడు ఓ ముసలామె భోజనం పెట్టి టీ ఇచ్చిందన్నారు. సినిమా ట్రైలర్ చూశానని, మైండ్ బ్లోయింగ్‌గా ఉందన్నారు.. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తుందనే నమ్మకం ఉందన్నారు.. గామి మార్చి 8న రిలీజ్ అవుతుందని, కచ్చితంగా అందరినీ సరికొత్తగా అలరిస్తుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విద్యాధర్ కాగిత, నిర్మాత కారీనతక్ శబరీష్ తదితరులు మాట్లాడారు.. ఈచిత్రంలో కలర్‌ఫోటో ఫేమ్ చాందిని చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎంజి అభినయ, హారిక, మహ్మద్ సమద్ నటిస్తున్నారు.

ప్రేమికుల జీవితాలను రిఫ్లెక్ట్ చేస్తుంది

మణికందన్, శ్రీగౌరి ప్రియ, కన్నడ రవి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ట్రూ లవర్.. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్‌పీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నజీరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు.. ఓ విభిన్న ప్రేమకథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు..స్టార్ డైరెక్టర్ మారుతి, ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ తెలుగుప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.ఈచిత్రం ఈనెల 10న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ శ్రీగౌరి ప్రియ మీడియాతో మాట్లాడింది..

ఆమె మాటల్లోనే..నేను హైదరాబాద్ అమ్మాయినే.. చిన్నతనం నుంచి కల్చరల్ యాక్టివిటీస్‌లో ఇంట్రెస్ట్ ఉండేది...స్కూలు, కాలేజీ ఈవెంట్స్‌లో పాల్గొనేదాన్ని మ్యూజిక్ నేర్చుకున్నా, పాటలు పాడతా.. 2018ల మిస్ హైదరాబాద్‌గా సెలెక్ట్ అయిన తర్వాత నాకు సినిమా ఇండస్ట్రీ నుంచి ఆఫర్లు మొలయ్యాయి.. ఆర్ట్స్ అంటే ఇష్టం ఉన్నా. హీరోయిన్ అయ్యింది మాత్రం యాక్సిడెంటల్‌గానే.. చిన్నప్పటి నుంచి హీరోయిన్ కావాలనే డ్రీమ్స్ లేవు. వైజయంతీ మూవీస్‌లో ప్రియదర్శితో కలిసి మెయిల్ వెబ్‌సిరీస్ చేశాను. ఆ సిరీస్ నాకుమంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆతర్వాత సుహాస్ హీరోగా నటించిన రైటర్ పద్మభూషణ్, సితార సంస్థలో మ్యాడ్ సినిమాల్లో నటించా. ఇదంతా లాక్‌డౌన్ టైమ్‌లో జరిగింది కాబట్టి నేను చేసిన సినిమాలన్నీ లాస్ ఇయర్ రిలీజ్‌కు వచ్చాయి..ఈమూవీస్ నాకు మంచి గుర్తింపుతెచ్చాయి. ఈచిత్రం విషయానికొస్తే దర్శకుడు ప్రభుదాస్ ట్రూలవర్ స్క్రిప్ట చెప్పినపుడుఎంతో ఎగ్జయిటింగ్‌గా అన్పించింది.. ఈ కథను మల్టీ డైమన్షన్‌తో తెరకెక్కించారు.. ఒక జంటమధ్య ఆరేళ్ల కాలంలోజరిగే కథ ఇది.. ప్రతిప్రేమికుడు ప్రేమికురాలు తమ జీవితాలతో ఈ సినిమాలోని నన్నివేశాలను, సందర్భాలను రిలేట్ చేసుకుంటారు.. అదే ఈసినిమాలోని యూనిక్ నెస్.. కమర్షియల్ అంశాల కోసం న్యాచురాలిటీకి దూరంగా వెళ్లకుండా సినిమా సాగుంది.. ఈచిత్రంలో దివ్య అనే క్యారెక్టర్‌లో నటించాను.. మణిచందన్‌తో కలిసి నటించటం హ్యాపీగా అన్పించింది.. ఈచిత్రాన్ని తెలుగులో ఎస్‌కెఎన్, మారుతిగార్లు రిలీజ్ చేస్తున్నారని తెలిసినపుడు చాలా హ్యాపీగా ఫీలయ్యా.. వాళ్ల రిలీజ్ చేస్తే తెలుగు ఆడియెన్స్‌కు బాగా రీచ్‌అవుతుంది. ఒక తెలుగమ్మాయిగా నా సినిమాను మన తెలుగుప్రేక్షకులు చూడాలని కోరుకోవటం సహజమే కదా..

న్యూ ఫొటో లుక్: జాన్వీకపూర్

'వెన్నెల' కిశోర్ హీరోగా 'చారి 111' రిలీజ్ డేట్

'వెన్నెల' కిశోర్ హీరోగా నటిస్తున్న సినిమా చారి 111. టీజె కీర్తికుమార్ దర్శకుడు సుమంత్ హీరోగా 'మళ్లీ మొదలైంది' వంటి ఫీల్‌గుడ్‌ఎంటర్‌టైనర్ తీసిన తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది.. బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఆదితి సోనీ నిర్మిస్తున్నారు. ఇందులో సంయుక్తా విశ్వనాధన్ కథానాయిక.. మురళీ శర్మ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. మార్చి 1న థియేటర్లలో విడుదల కానుందని నిర్మాత తెలిపారు. ఈచిత్రం రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. థియేటంలో గూఢచారిగా ప్రేక్షకుల్ని నవ్వించటానికి వెన్నెల కిశోర్ వస్తున్నట్టు ఉంది.. ఈ జనరేషన్‌కమెడియన్లలో తనకంటూ సపరేట్ కామెడీ ట్రైల్ క్రియేట్ చేసుకున్న ఆయన ఈసినిమాలో ఏవిధంగా నవ్విస్తారో థియేటర్లలో చూడాల్సింటే అంటున్నారు. ఈచిత్రం లో ఆయన కన్యూజ్ అయ్యే గూఢచారిగా కన్పించారని మేకర్స్ తెలిపారు.. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే యాక్షన్ సినిమా తీశామని, అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని అన్నారు. దర్శకుడు కీర్తికుమార్ మాట్లాడుతూ, ఇదొక స్పై యాక్షన్‌కామెడీ మూవీ అన్నారు.. సిల్లీ మిస్టేక్స్ చేసే ఒక స్పై పెద్ద కేసును ఎలా సాల్వ్ చేశాడనేది సినిమా అన్నారు. నిర్మాత ఆదితి సోనీ మాట్లాడుతూ,స్పై జాన్ సినిమాల్లో చారి 111 కొత్తగాఉంటుందన్నారు.అతి త్వరలో ట్రైలర్, పాటలు విడుదల చేయనున్నామని తెలిపారు.

యంగ్ టాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యూజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ఊరుపేరు భైరవకోన. వివి ఆనంద్ దర్శకత్వం వహించారు.. కావ్యాథాపర్ , వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు.. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కేల్‌లో నిర్మించారు. ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా సహనిర్మాత.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది.. ఈ చిత్రం ఫిబ్రవరి 16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు వస్తోంది.. ఈ నేపథ్యంలో హీరోయిన్ వర్ష బొల్లమ్మ ఈచిత్రం విశేషాలను పంచుకున్నారు.

ఊరుపేరు భైరవకోన ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?

దర్శకుడు వివి ఆనంద్‌గారు ఈ కథ చెప్పారు. నాకు చాలా కొత్తగా అన్పించింది.. అద్భుతంగా ఉందఇ.. అసలు ఇలాంటి కథ ఎలా ఆలోచించగలిగారో అన్పించింది... ఇలాంటి పాత్ర గతంలో ఎపుడూ చేయలేదు.. చేయగలానా? లేదా? అని ఆలోచించుకోవటానికి కొంత సమయం అడిగాను.. తర్వాత ఆనంద్‌గారు కం ప్లీట్ నేరేషన్ ఇచ్చారు. అది వినగానే చాలా ఆనందంగా అన్పించింది.. చేయగలననే నమ్మకం కుదిరింది.

ఎంజాయ్ చేస్తారు

ఈచిత్రంలో మీ పాత్ర గురించి?

ఇందులో భూమి అనే పాత్రలో కన్పిస్తాను.. భూమి ట్రైబల్ గర్ల్... తను ఊర్లో తనొక్కరే చదువుకున్న అమ్మాయి. చూడటానికి అందంగా అమాయకంగా కన్పిస్తుంది. తప్పుని నిలదీసే ధైర్యం ఉన్న అమ్మా యి. ఆ పాత్ర బలం సినిమా చూస్తున్నపుడు ప్రేక్షకులకు అర్థమవు తుంది.. స్వాతిముత్యం, మిడిల్‌క్లాస్ మెలోడీస్ చిత్రాల్లో గర్ల్ నెక్స్ట్‌డోర్ పాత్రల్లో కన్పించారు. ఇందులో మాత్రం గర్ల్ నెక్స్ట్ ఫారెస్ట్ పాత్ర అనాలి (నవ్వుతూ). ట్రైలర్‌లో చూస్తే నాయకు ఒక యాక్షన్ సీన్ ఉంటుంది.. భూమి పాత్రలో చాలా స్ట్రెంగ్త్, పవర్ ఉంది.

సందీప్‌కిషన్‌తో వర్క్ చేయటం ఎలా అన్పించింది?

సందీప్ కిషన్‌గారు అందిరినీ చాలా గౌరవంతో చూస్తారు. ప్రతిఒక్కరితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడతాను.. ఆయన దయగల మనిషి. మంచి హ్యూమన్ బీయింగ్.గ్రేట్ కోస్టార్.

ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ నిర్మాతల గురించి?

చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్లు.. సినిమాను చాలా గ్రాండ్‌గా నిర్మించారు.

మీ అప్‌కమింగ్ మూవీస్?

ఒక మంచి ప్రాజెక్టు చేస్తున్నాను.. దాని గురించి నిర్మాతలు త్వరలో తెలియజేస్తారు. తెలుగు, తమిళ, మలయాళంలో చిత్రాలు చేశాను.

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎలైటెడ్ స్టయిలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. ఈచిత్రం ఫిబ్రవరి 9న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఈచిత్రం విశేషాలను వెల్లడించారు.

మీరు చాలా కూల్‌గా కన్పిస్తున్నారు. కానీ ఈగల్ ప్రమోషనల్ కంటెంట్‌లో అంతా విధ్వంసం కన్పిస్తోంది? అసలు ఈగల్ ఎలా ఉండబోతుంది?

ఈగల్‌కాన్సెప్ట్‌లోనే విధ్వంసం ఉంది.. ఇది లార్జర్ దేన్ లైఫ్ ఎంటర్‌టైనర్.. అతని విధ్వంసం సమాజం కోసమే.. అదేమిటనేదిప్రస్తుతానికి సస్పెన్స్. ఇందులో కథానాయకుడు పత్తిపండించే రైతులా ఉంటాడు. అయితే అతను పోరాడుతున్న సమస్య అంతర్జాతీయంగా ఉండేది.. మనకి కూడా రిలవెంట్‌ఆ ఉంటుంది. రాంబో, టెర్మినేటర్ లాంటి సినిమాలను చాలా ఎంజాయ్ చేస్తాం.. అలాంటి ఒక సినిమా తీసుకురావాలనే ప్రస్తుతం ఈగల్ అద్భుతమైన యాక్షన్ డ్రామా ఎంటర్‌టైనర్... కచ్చి తంగా ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు.

దర్శకుడిగా రెండో సినిమా ఇంత పెద్ద యాక్షన్ చేయటం ఎలా అన్పించింది?

నాకు మందు నుంచి యాక్షన్ సినిమాలు చేయటం ఇష్టం. అయితే కెరీర్ బిగెనింగ్‌లో కొన్ని వరిమితులు ఉంటాయి. ఇపుడు ఈగల్‌తో పూర్తిస్థాయి యాక్షన్ కమర్షియల్ సినిమా చేసే అవకాశం రావటం ఆనందంగా ఉంది.

కొత్త రవితేజను చూడబోతున్నారు

రవితేజకు ఈ కథ ఎపుడు చెప్పారు?

రవితేజగారితో ధమాకా సినిమాకు కెమెరామెన్‌గా పనిచేస్తున్న సమయంలో ఈ కథ ఆయనకు చెప్పాను.. ఆయన కథ విన్న వెంటనే ఇది మంచి కమర్షియల్ సినిమా చేసేద్దాం అన్నారు.

నాకు నచ్చిన పాత్ర చేశానని రవితేజ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చెప్పటం ఎలా అన్పించింది?

రవితేజగారు బ్రిలియంట్ యాక్టర్ అని అందరికీ తెలుసు.. కానీ కొన్నిసార్లు కమర్షియల్ రీజన్స్ వలన ఒకే సినిమాలో కామెడీ డ్యాన్స్ యాక్షన్ ఇలా చాలా రకాలు చేయాల్సి వస్తుంది.. .ఈగల్‌లో ఆయన ఒక క్యారెక్టర్‌లానే కన్పిస్తారు.. ఆ తేఆడ చూసే ప్రేక్షకులకు అర్థమవుతుంద.. ఇంటెన్స్‌గా ఉంటూ కూల్‌గా ఉండటం ఆయనలో డిఫరెంట్ క్వాలిటీ.

ట్రైలర్‌లో కథ, కాన్సెప్ట్ గురించి కాస్త హింట్ కూడ ఇవ్వలేదు కదా.. స్క్రీన్‌ప్లే ప్రత్యేకంగా ప్రయత్నించారా?

ఈ కథకు సెకండరీ కాస్ట్ చాలా ముఖ్యం. ఆ పాత్రల ద్వారా కథనాయకుడు ఎవరనే చెప్పే స్టయిల్‌ని ఎక్స్‌ప్లోర్ చేశాం. విరుమాండి, రషోమన్ విక్రమ్ తరహా శైలి ప్రయత్నించాం.. కాన్సెప్ట్ అంతా ముందే చెప్పేస్తే ఆ ఎక్సయిట్‌మెంట్ పోతుంది.. సినిమాచూశాక మీరు ట్రైలర్ చూస్తే, కాన్సెప్ట్ క్లియర్‌గా ట్రైలర్‌లోనే చెప్పామని అర్థమైపోతుంది.

ఈసినిమాకు ఈగల్ అని పేరు పెట్టటానికి కారణం?

ఈగల్ నాలుగు కిలోమీటర్ల ఎత్తులోఉన్నా కిందున్న రాబిట్‌ను చూడగలదు.. ఇందులో హీరోకి ఆ ఐ పవర్ ఉంది.. అలాగే ఈ పాత్రకు సినిమాలోకోడ్‌నేమ్ కూడ ఈగల్. హిందీలో కూడ ఈ పేరు పెట్టటానికి ప్రయత్నించాం. ఇదే పేరుతో అక్కడ ఓ సినిమా ఉంది. దీంతో ఈ కథలో హీరో పేరు సహదేవ్ వర్మ ట్రైటిల్‌తో హిందీలో విడుదల చేస్తున్నాం.

ఈచిత్రంలోమీకు సవాల్‌గా అన్పించిన అంశాలేంటి?

ఫిల్మ్ మేకింగ్‌లో లోతుగా వెళ్లేకొలదీ సవాళ్లు ఎదరవుతూనే ఉంటాయి.. మనికి ఉన్న అనుభవంతో ఐదు రోజుల్లో ఓ సీక్వెన్స్‌ను పూర్తిచేసేస్తామని అనుకుంటాం. కానీ అనుకున్న సమయానికి ఫినిష్ కాదు. ఈగల్‌లో క్లైమాక్స్ ఎపిసోడ్‌ను వారం రోజుల్లో తీసేయొచ్చు అనుకున్నాను.. కానీ అది 17రాత్రిళ్లు పట్టింది.. దాని కోసనం అన్ని రియల్ ఎఫెక్ట్స్ ప్రయత్నించాం.. ఈ క్రమంలోదాదాపు నాలుగు వందల మంది సిబ్బందిని పెట్టాను(నవ్వుతూ) చాలా అద్భుతంగా వచ్చింది.

పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో పనిచేయటం ఎలా అన్పిస్తుంది?

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నాకు హోం బ్యానర్‌లా అయిపోయింద..సినిమాకు కావాల్సిన ప్రతిదీ ఒక్క ఫోన్‌కాల్‌తో సమకూర్చారు.. నిర్మాత విశ్వప్రసాద్, వివేక్ గార్లకు కృతజ్ఞతలు.

తదుపరి ప్రాజెక్టులు?

తేజ సజ్జతో ఓ సినిమా చేస్తున్నాను. త్వరలోనే ఆ సినిమా గురించి తెలియజేస్తాం.

హారర్ థ్రిల్లర్ 'తిమిరం' ప్రారంభం

నూతన నిర్మాణ సంస్థలు ఎస్‌కెఎన క్రియేషన్స్ అండ్ ప్రసన్న క్రియేషన్స్ పతాకంపై ఇన్నోటివ్ కాన్సెప్ట్‌తో రూపొందనున్నహారర్ థ్రిల్లర్ తిమిరం.. చిత్ర పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంద.. ప్రశాంత్ గురవాన హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని రాహు ల్ అయ్యర్, ప్రసన్న , వేణుగోపాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇషా యాదవ్ కథానాయిక.. హైదరాబాద్‌లోని పరమేశ్వర రామాలయంలో చిత్రీకరణ ప్రారంభమైంది.. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాతల్లో ఒకరైన వేణుగోపాల్ స్విచ్చాన్ చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రసాద్ క్లాప్ ఇచ్చారు.. హీరో, దర్శకుడు ప్రశాంత్ గురువాన మాట్లాడారు.. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో సరికొత్త హారర్ థ్రిల్లర్‌గా ఈచిత్రం ఉంటుందన్నారు. కథ మీద నమ్మకంతో నిర్మాతలు నాకు ఈ అవకాశం ఇచ్చారన్నారు.. హీరోగా, దర్శకుడిగా ఇది నా తొలి చిత్రమన్నారు.. కొత్తదనంతో కూడిన ఈచిత్రం తప్పకుండా అందరికీ నచ్చుతుందని అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, రెండు షెడ్యూల్స్‌లో30 రోజుల్లో చిత్రీకరణప పూర్తిచేస్తామన్నారు. వేసవిలో ఈమూవీ రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. సీనియర్ నటి జయలలిత, వల్గర్ బైక్ రమణ తదితరులు నటిస్తున్నారు.

'డ్రిల్' కాన్సెప్ట్ రివీల్

డ్రీమ్ టీమ్ బ్యానర్‌పై, దర్శక, నిర్మాత, కథానాయకుడు హరనాధ్ పొలిచెర్ల చేసిన క్రైమ్ థ్రిల్లర్ మూవీ డ్రిల్.. కారుణ్య చౌదరి హీరోయిన్.. భవ్య, నిషిగంధ ప్రధాన పాత్రల్లో తనికెళ్ల భరణి, రఘుబాబు, జెమినీ సురేష్, కోటేశ్వరరావు తదితరులు నటిస్తున్నారు.. డ్రిల్ మూవీ అన్ని కార్యక్ర మాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 16న గ్రాండ్‌గా ప్రేక్షకులముందుకు వస్తున్న సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు. అనంతరం ముఖ్యఅతిథి ఆర్పీ పట్నాయక్, హీరో దర్శక నిర్మాత హరనాధ్ పొలిచెర్ల, జెమినీ సురేష్, హీరోయిన్‌కారుణ్యాచౌదరి తదితరులు మాట్లాడారు.

'సోలో బాయ్' టైటిల్, ఫస్ట్‌లుక్

బిగ్‌బాస్ సీజన్7 ఫేమ్ గౌతమ్ కృష్ణ, శ్వేతా అవాస్తి, రమ్య పసుపులేటి లీడ్‌రోల్స్‌లో నటిస్తున్న చిత్రం సోలోబాయ్.. ఈసినిమాను సెవెన్‌హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సెవెన్‌హిల్స్ సతీష్ నిర్మించారు. దర్శకుడు పి.నవీన్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఈసినిమా టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్‌లుక్ పోస్టర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. నిర్మాత సెవెల్ హిల్స్ సతీష్ మాట్లాడుతూ, ఈ జనరేషన్ ఆడియెన్స్ చూడాల్సిన సినిమా అన్నారు. వాళ్లకు ఈజీగా కనెక్ట్ అయ్యే అంశాలుంటాయన్నారు. రెండు పాటలు మినహా షూటింగ్ పూర్తయిందన్నారు. ఈసినిమాతో గౌతమ్‌కృష్ణ మళ్లీ మీ ముందుకు వస్తున్నాడని అన్నారు. త్వరలో టీజర్, ట్రైలర్‌ను విడుదల చేస్తామన్నారు..ఈసినిమాను ఆదరించి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో గౌతమ్‌కృష్ణ, దర్శకుడు పి.నవీన్‌కుమార్ తదితరులు మాట్లాడారు.